(క్రిందటి సంచికనుంచి కొనసాగింపు)

# 1964

## జూన్

2. నెహ్రూ జీవిత చరిత్ర ,దిస్ ఈస్ ది జంగల్ చదువుతూ ..

3. నెహ్రూ జీవిత చరిత్ర పూర్తి చేసాను. మాన్ &సెక్స్ చదివాను.

5. ఆఫీసు విధులలో చేరాను.

9. స్టేషన్ డైరెక్టర్ కి స్కెచ్ లు చూపించాను. కొన్ని అతనికి చాలా నచ్చాయి.

14. పుట్టినరోజు. ఏర్పాట్లేమీ లేవు .అతిథులు ఎవరూ లేరు. ఉదయం 10 నుండి 12 వరకు పాలెట్ నైఫ్ తో పహల్ గామ్ స్కెచ్ లు పెయింట్ చేస్తూ .. బాగా రాలేదు.

## జులై

1. న్యూ స్టేట్స్ మన్ &నేషన్

7. డాక్టర్ ష్వైట్ జెర్ చదివాను.

8. మనిషి –మంచుకొండ –ఎర్రగులాబి ఇంద్రగంటి హనుమత్ శాస్త్రి గారికి కథ కాదు కవిత పంపుతానని రాసాను. అనురాగ ప్రస్తారం, అనువాద కథ నో రిపెంటెన్స్ ––యూనిలిట్

9. ఆధునిక శైలికి చిన్న మార్గదర్శి పుస్తకం చదివాను. లీల మహల్ వెళ్ళాను.హంచ్ బాక్ అఫ్ రోమ్ సినిమా నిరుత్సాహం కలిగించింది.

10. నెహ్రూ గురించి ప్రతీకాత్మక కవిత పూర్తి చేసాను. శివరామారావు చదివి అభినందించాడు.

14. స్త్రీల కార్యక్రమానికి సమాచారం సేకరించాను. అలాన్ రాసిన ఇంగ్లీష్ స్టైల్ చదివాను.

16. ఇంగ్లీష్ స్టైల్ పూర్తి చేసాను.

17. పెన్సిల్ స్కెచ్ లు వేసాను.

21. ఎన్ సైక్లో పీడియా అఫ్ బ్రిటానికా చదివాను.

22. ఆక్స్ఫర్డ్ జూనియర్ ఎన్ సైక్లో పీడియా చదివాను.

23. ఎన్ సైక్లో పీడియా అఫ్ బ్రిటానికా చదివాను.రాత్రి అమూర్త స్కెచ్ లు వేసాను.

25. బీ కథ కోటేశ్వర రావు నుండి ఒక కాపీ సంపాదించి దాశరథి కి పంపాను.

27. షేక్స్ పియర్ కవిత్వం భావచిత్రాలు అనే అంశం మీద వ్యాసం రాయటానికి సమాచార సేకరణ ప్రారంభించాను.

29. షేక్స్ పియర్ పై వ్యాసం ప్రారంభించాను.

30. వ్యాసం రెండు పేజీలు అయింది.

31. 22 పేజీల వ్యాసం పూర్తయింది.

## ఆగష్టు

1. షేక్స్ పియర్ వ్యాసం పూర్తయింది.

3. షేక్స్ పియర్ వ్యాసం ఓ రెండు పేజీలు తిరగ రాసాను.

4. షేక్స్ పియర్ వ్యాసం సవరణలు పూర్తయ్యాయి.

5. శంభు ప్రసాద్ గారికి లేఖతో సహా షేక్స్ పియర్ వ్యాసం భారతికి పోస్ట్ చేసాను.

6. నండూరి రామకృష్ణమాచార్యతో మాట్లాడాను. అయన నన్ను ప్రశంశించాడు. తన 'కాళిదాసు కాలం' పుస్తకానికి ముందుమాట రాయమని అడిగాడు. సరేనన్నాను. మహిళా కార్యక్రమానికి లత నా కథ సౌందర్యాన్వేషణం చదివింది.

8. శ్రీనగర్ రోడ్ పెద్ద లాండ్ స్కేప్ ప్రారంభించాను.

9. శ్రీనగర్ రోడ్ పెద్ద లాండ్ స్కేప్ పూర్తయింది.ఫరవా లేదు. గొర్రెపాటి వచ్చాడు. ఏనుగుల వీరాస్వామి కాశీయాత్ర ఒక కాపీ పట్టుకొచ్చాడు నా కోసం. మధ్యాహ్నం చదివాను.

17. సాయంత్రం 4 గంటలకు నవోదయకు. ఇ.ఎం.ఫ్రస్టర్ రాసిన 'పాసేజ్ టు ఇండియా' పుస్తకం కొన్నాను.

18. పొగ లేని నిప్పు శీర్షికతో యువకు కథ ప్రారంభించాను. 12 పేజీలు రాసాను.

20. కథ మరొక నాలుగు పేజీలు .. కథ మూడు పేజీలు ..

22. ఆఫీసులో రెండు పేజీలు కథ రాసాను.

24. పొగ లేని నిప్పు కథ ప్రారంభించాను. ఆఫీసులో నాలుగు పేజీలు రాసాను.

25. కథ రెండు పేజీలు. లూకాస్ స్టైల్ చదివాను.

26. కథ మూడు పేజీలు రాసాను. నవోదయకు వెళ్లి హెమింగ్ వే కథలు ,డిక్షనరీ ఆఫ్ మోడరన్ హిస్టరీ కొనుక్కొచ్చాను.

28.10 పేజీలు కథ రాసాను.

29. నాలుగు పేజీలు కథరాసాను. ప్రపంచ చరిత్ర ,హెమింగ్ వే చదువుతూ

31.కథ రెండు పేజీలు రాసాను.

## సెప్టెంబర్

2. నవోదయకు వెళ్లి కళ కు సంబంధించి మూడు పుస్తకాలు తెచ్చాను. వీల్ ఆఫ్ ఫైర్ చదివాను.

3. గ్రామీణ నాటకం కురుక్షేత్ర రాయటానికి సమాచారం సేకరించాను.

4. నాటకం రాయటం ప్రారంభించాను. 6పేజీలు రాసాను ఇంటిదగ్గర.

5. నాటకం రాస్తూ బిజీ గా .. పబ్లిసిటీ నోట్స్ పంపాను. జె.బి ప్రీస్ట్లే ని , హెమింగ్ వే ని చదివాను.

6. నాటకం రాద్దామని .. 20 పుస్తకాలు 10 పత్రికలు చదివాను. నాటకం పని మొదలు పెట్టనే లేదు. రాత్రి కూర్చుని 16 పేజీలు రాసాను.

7. రెండు పేజీలు రాసి నాటకం ముగించాను. ... నాటకం తిరిగి రాయటం ప్రారంభించాను. 6 పేజీలు ఆఫీసు లో రాసాను. రాత్రి ఇంటి దగ్గర పూర్తి చేసాను.

9. ... వీల్ ఆఫ్ ఫైర్ చదివాను.

11. జె.బి ప్రీస్ట్లే ని చదివాను.

12. .... షేక్స్ పియర్ వ్యాసం అచ్చయిన భారతి కాపీ వచ్చింది.

17. లైన్స్ క్లబ్ వాళ్ళు అక్టోబర్ 16 న "రచయితల సామాజిక నిబద్ధత" అనే అంశం మీద మాట్లాడమని కోరారు. అంగీకరించాను.

18.పని సులువు నాటకం రాయటం మొదలు పెట్టాను. నాటకం పేరు '5 నిమిషాలలో అన్నీ తయార్' అని మార్చాను.

19. విద్యార్థి పత్రికకు నాటకం రాసాను.

21. నాటకం విద్యార్థికి పంపాను. విశ్వనాథ శాస్త్రి ,కుటుంబరావు ,ఎం. రాజారామ్, కొమ్మూరి కథలు చదివాను–ఎపి సాహిత్య అకాడెమి కి ముగ్గురి పేర్లు సూచించటానికి. హ్యాపీ న్యూస్ ఎడిటర్ వచ్చి ఇంగ్లీష్ లో తెలుగులో వచ్చే వాళ్ళ మాస పత్రికకు రాయమని అడిగాడు. అంగీకరించాను.

22. ఇంగ్లీష్ కవిత మాన్ అండ్ మౌంటెన్ ప్రారంభించాను.

23. నెహ్రు మీద ఇంగ్లీష్ కవిత మరికొంత.

24. ఇంగ్లీష్ కవితపూర్తి చేసాను. ఆ కవితకు ఇంక్ బొమ్మ గీసాను.

27. అడ్రియన్ మెసెంజర్ క్రైం నవల చదవటం మొదలు పెట్టి ఇదే రాత్రి 10 గంటలకు పూర్తి చేసాను.

28. ఇప్పనపాడు. ఆంధ్రజ్యోతిలో నా నాటకాల మీద జానకిరామ్ రాసిన సమీక్ష చదివాను. బెస్ట్ కార్టూన్ చదివాను.

30. లయన్స్ క్లబ్ ప్రసంగం 4పేజీలు రాసాను.

## అక్టోబర్

1. లయన్స్ క్లబ్ ప్రసంగం 3 పేజీలు రాసాను.

7. తెలుగు విద్యార్థి వార్షిక సంచిక వచ్చింది. అయిదు నిమిషాలలో అన్నీ తయార్ నాటకం కొన్ని తప్పులతో అచ్చు అయింది.

10. 12 గంటలవరకు లయన్స్ క్లబ్ ప్రసంగం రాసి పూర్తి చేసాను.

11. హ్యాపీ న్యూస్ పత్రిక మేనేజర్ హనుమంతరావు 11 గంటలకు వచ్చినెహ్రు పై కవిత కాపీలు 10 ఇచ్చి వెళ్ళాడు.

16. లయిన్స్ క్లబ్ కు .. 20 నిముషాలు మాట్లాడాను. బాగా స్వీకరించారు.

17. నెహ్రు కవిత ఇలస్ట్రేడ్ వీక్లీ కి పంపాను.

20.డాక్టర్.అచ్చమాంబ గుండెపోటుతో ఉదయం 4 గంటలకు మరణించారని వార్త.

23. పి.బి.జి ,గొర్రెపాటి ,లయిన్స్ క్లబ్ ప్రసంగాన్ని మెచ్చుకుంటూ ఉత్తరాలు రాసారు.

24. నెహ్రు పై కవితను తిప్పి పంపుతూ ఇలస్ట్రేడ్ వీక్లి నుండి ఉత్తరం. జీవితంలో మొదటిసారి రచన ప్రచురణకు నిరాకరించి బడటం. కాస్త బాధించింది.

25. రాచకొండ విశ్వనాథ శాస్త్రి 'ఆరు చిత్రాలు' ను గొప్పగా ప్రశంసిస్తూ ఎ.ఎస్ రావు చేసిన సమీక్ష నాకు అసంతృప్తిగా అనిపించింది.అవీ ఇవీ పుస్తకాలు చదువుతూ ..

27. 'హ్యూమన్ డిసీజెస్' చదువుతూ ..

## నవంబర్

4. యువ 4/రూ హైదరాబాద్ నుండి వచ్చింది.

14. మనిషి –మంచుకొండ కవిత రికార్డింగ్ కోసం AIR స్టేషన్ కి.

15. AIR నుండి రాత్రి 9. 30 కి 15 నిముషాలు మనిషి –మంచుకొండ కవిత ప్రసారమైంది.

24. ఎల్. రిచ్మండ్ రాసిన ఆర్ట్ అఫ్ లాండ్ స్కెప్ పెయింటింగ్ పుస్తకాన్ని బ్రిటిష్ కౌన్సిల్ వారు పంపారు.

25.ఉదయం పది గంటలకు ఎడిటర్స్ అఫ్ ఎస్సెస్ తిరిగి చదవటం పూర్తి చేసాను. మధ్యాహ్నం 1. 20 కి గుండెపోటుతో ద్వారం వెంకటస్వామి హైదరాబాద్ లో మరణించినట్లు వార్త.

26. పి.జి వుడ్ హౌస్ రాసిన ఓవర్ సెవంటీ చదివాను.

28.బ్రిటిష్ కౌన్సిల్ వారు 62 వ సంవత్సరపు నాటకాలు పంపారు. రిచర్డ్ బాసికీ రాసిన 'ది బిగ్ కిల్లింగ్' చాల మంచి నాటకం. 'రీడర్ ఓవర్ యువర్ షోల్డర్' చదివాను.

29.'రీడర్ ఓవర్ యువర్ షోల్డర్'. డాక్టర్ జివాగో ప్రారంభించాను. 'ది బిగ్ కిల్లింగ్'పూర్తి చేసాను.

30. 'రీడర్ ఓవర్ యువర్ షోల్డర్'చదివాను. చెస్ ఆడాను. బ్రిటిష్ కౌన్సిల్ కి మూడు పుస్తకాలు తిప్పి పంపాను.

## డిసెంబర్

4. శ్రీనగర్ లో పడవల పాలెట్ నైఫ్ చిత్రం మరొకటి ప్రారంభించాను.

5. సుబ్బులు కథలకు పింగళి లక్ష్మీకాంతం ఆశీర్వదిస్తూ రాసిన ముందుమాట అందింది. కోటేశ్వర రావు కు ఇచ్చాను. సవరించిన వ్యాసాల ఫైల్ కూడా ఇచ్చాను. శ్రీనగర్ పడవల చిత్రం పూర్తి చేసాను. ముస్సోరి కొండల చిత్రం వేసాను. –ల్యాండ్ స్కెప్ –మొదటి విడత కోట్ కె బాగా వచ్చింది.

9. శంభుప్రసాద్ గారు హాల్డేన్ పై వ్యాసం అడిగారు. బ్రిటిష్ కౌన్సిల్ వారు రస్సెల్ తత్వశాస్త్రం పుస్తకాలు పంపారు.

10. కార్యదర్శి కళ్యాణి .. రికార్డింగ్ ..

11. 20 వ శతాబ్ది వచనం చదివాను. కార్యదర్శి కళ్యాణి మధ్యాహ్నం ఒంటి గంటకు 40 నిమిషాలు ప్రసారమైంది.

12.JBS హాల్డేన్ పై వ్యాసం అడుగుతూ శంభు ప్రసాద్ ఉత్తరం.

14. లెటర్ బాక్స్ లకు టేబుల్ కాలెండర్ లకు కవర్లు వేస్తూ ..

25. హైద్రాబాద్ లో దేవులపల్లి వెంకట కృష్ణ శాస్త్రి సన్మాన సభ.

28. విద్యార్థి కల్పతరువు ఆధారంగా 'టైపు రైటర్ కొట్టిన గాయం' మొదలు పెట్టి పూర్తి చేసాను. సుబ్బులు చాల సంతోష పడుతూ చదివింది.

*( కొనసాగింపు వచ్చేనెలలో)*

Post your comments